**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**21 నవంబర్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : రాయలసీమ వరదబాధితులను ఆదుకోవడం గురించి...**

**అయ్యా!**

గత మూడు రోజులుగా తుఫాను, భారీ వర్షాలతో రాష్ట్రం అతలాకుతలమైంది. అనంతపురం, కడప జిల్లాల్లోని కొన్ని వరద ప్రాంతాల్లో సందర్శించిన తరువాత ఈ క్రింది విషయాల్ని మీ దృష్టికి తెస్తున్నాను.

ముఖ్యంగా రాయలసీమలోని చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలను వరదలు ముంచెత్తాయి. నదులు పొంగి పొర్లాయి. చెరువులు తెగిపోయాయి. బ్రిడ్జిలు కూలిపోయాయి. అన్నమయ్య ప్రాజెక్టు సైతం గండిపడింది. వందలాది గ్రామాలు మునిగిపోయాయి. వేలాది ఇళ్ళలోకి నీరు వచ్చి చేరాయి. కడప, తిరుపతి, కదిరి, హిందూపురం వంటి పట్టణాలు ఇప్పటికీ నీళ్ళలోనే ఉన్నాయి. పంటలు దెబ్బతిన్నాయి. మునక గ్రామాలలో సర్వస్వం కోల్పోయిన ప్రజలకు ఇంత వరకూ ఆహారంతో సహా ఎలాంటి సహాయమూ అందలేదు. రహదార్లున్న గ్రామాల్లోకి సైతం అధికారులు వెళ్ళలేదు. ఇది చాలా దారుణమైన పరిస్థితి. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని కదలించి యుద్ధప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నాను.

**(1)** ఇప్పటికే నీళ్ళలో మునిగి ఉన్న పట్టణాలు, గ్రామాలకు తక్షణం ఆహారం, మంచినీరు సరఫరా చేయాలి. విద్యుత్ పునరుద్ధరించాలి. కొట్టుకుపోయిన గ్యాస్ సిలిండర్ల స్థానంలో కొత్తవి ఇవ్వాలి.

**(2)** సర్వస్వం కోల్పోయిన ప్రజలకు ఒక నెల రోజులు భత్యం ఇవ్వాలి.

**(3)** నీళ్ళలో నాని ఉన్న ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం వుంది. తక్షణం ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి.

**(4)** ఇళ్ళలో మేట తొలగించుకోవడానికి ఇంటికి 10 వేలు ఇవ్వాలి. కూలిన ఇళ్ళకు లక్ష రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ళకు 50వేలు సహాయం చేయాలి.

**(5)** దెబ్బతిన్న పంటలకు ఎకరాకు ఆహారపంటలకు రూ.25వేలు, వాణిజ్యపంటలకు రూ.50వేలు సహాయంగా అందించాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్సులు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలి. ఈ ప్రాంతాల్లో రుణమాఫీ చేయాలి.

**(6)** అన్నమయ్య ప్రాజెక్టుకు గండి పడడంపై సమగ్ర విచారణ జరిపించి దోషులపై చర్యలు తీసుకోవాలి.

**(7)** చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున సహాయం అందించాలి.

ఇట్లు
భవదీయుడు

**(వి.శ్రీనివాసరావు)**
**సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు**